# ఇంటింటా మట్టి గణపతినే పూజిద్దాం..!!



.....వెంకటాపురంలో మట్టి వినాయక విగ్రహాలు
పంపిణీ చేసిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
...ప్రతి ఇంటికి మట్టి విగ్రహాన్ని అందజేసిన ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్
....వినాయక చవితి పర్యావరణాన్ని కాపాడే విధంగా ఉండాలన్న ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్


# సీమవార్త

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 సోమవారం 14 సెప్టెంబర్ 2026


## క్యాప్కో ను....దేశంలో నెంబర్ వన్‌గా

# నిలుపుతాం..!!

రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో) ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతాం.
క్యాప్కో ఏపీ చైర్మన్ జి. సురేష్ కుమార్
.....16వ జాతీయ వినియోగదారుల సదస్సు ఘనంగా ముగింపు
.....వివిధ రాష్ట్రాల ప్రతినిధులకు ఘన సత్కారం -- సర్టిఫికెట్ల ప్రదానం










**పుట్టపర్తి, సెప్టెంబర్ 13 సీమ వార్త.**

వినియోగదారుల హక్కుల పరిరక్షణ, ప్రజల్లో వినియోగదారుల చైతన్యం పెంపొందించడంలో గత 35 సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తున్న లిలికాన్ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ను దేశంలోనే అగ్రగామి వినియోగదారుల సమాఖ్యగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని క్యాప్కో ఆంధ్రప్రదేశ్ చైర్మన్ జి. సురేష్ కుమార్ పేర్కొన్నారు. పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ వినియోగదారుల సదస్సు ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సురేష్ కుమార్ అన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో వినియోగదారులకు తమ హక్కులు, బాధ్యతలు, నాణ్యతా ప్రమాణాలు, ఆహార భద్రత, చట్టపరమైన రక్షణ వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించేందుకు వినియోగదారుల సంఘాల ప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.వినియోగదారుల సమస్యలను సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయంతో పనిచేస్తామని ఆయన తెలిపారు. క్యాప్కో ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వినియోగదారుల అవగాహన కార్యక్రమాలకు సహకరిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబుకు, - మిగతా3లో

# పర్యావరణ రక్షకుడు గా "తొట్ల"..!!

జన సైనికుడు తొట్ల గంగాధర్ ఆధ్వర్యంలో.... జనానికి మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ.
....మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని రక్షిద్దాం.
పాల్గొన్న... మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ, జనసేన జిల్లా నేత అబ్దుల్ అబూ.









**పుట్టపర్తి సెప్టెంబర్ 13 సీమ వార్త.**

పుట్టపర్తి సత్యమ్మ దేవాలయం వద్ద మట్టి గణనాథులను పంపిణీ చేశారు. పర్యావరణాన్ని కాపాడే యజ్ఞంలో భాగమవుదాం. రంగురంగుల విగ్రహాలతో పర్యావరణానికి జరిగే నష్టాన్ని తగ్గిద్దాం, మన సాంప్రదాయానికి ప్రతిరూపం మట్టితో తయారు చేసిన, ఈ పవిత్ర స్వరూపంలో మన సాంప్రదాయం, భక్తి ప్రతిబింబిస్తాయి. ప్రకృతితో ముడిపడిన ఈ రూపం మన సంస్కృతికి అందమైన గుర్తింపు అని తెలియజేసిన తొట్ల గంగాధర్. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఇంటింటా మట్టి గణపతిని ప్రతిష్టింపజేసుకొని నిమజ్జనం చేసుకోవాలని అదే మనకు శ్రేయస్కారమని ప్రజలకు పిలుపునిచ్చారు జనసేన నేత తొట్ల గంగాధర్. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైనారిటీ నాయకులు అబ్దుల్ అబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ, అల్లాడి జయరాం, సోలంకల నాగేంద్ర, గూడ సోము, కెంపుల జనార్ధన్, శోభా యాదవ్, ఆర్ కే సి మారుతి, వెంకటేష్ నాయక్, కరుణాకర్, రాము, ఇమ్రాన్, సతీష్, సంతోష్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నైట్ కు నైటే... చీకట్లో పని

# కానిచ్చేద్దాం..!!

చీకటి మట్టి వ్యాపారం... ప్రవేటు లేఔట్లకు నల్ల మట్టి అక్రమ రవాణా.
ప్రభుత్వ మట్టితో గుంతలు పూడ్చడం...
అద్భుత భూమి అంటూ ప్లాట్లు వేసి అమ్మడం.
బైపాస్ లో చుట్టూ భయం లేని మట్టి రవాణా.
4 టిప్పర్లు 1 హిటాచి లను సీజ్ చేసిన గోరంట్ల పోలీసులు.



సోమవారం 14 సెప్టెంబర్ 2026
సీమ వార్త తెలుగు దినపత్రిక

# ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పై బురద జల్లడం మానుకోండి.

**అవగాహన రహితంగా మాట్లాడితే సహించబోం**

**ఈరలక్కప్పా... నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు**



**మడకశిర సెప్టెంబర్ 13 సీమ వార్త** వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప పై మండిపడ్డ టీడీపి నాయకులు గతానికి భిన్నంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరస్తున్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు పై అవాకులు చావకులు పెల్చితే సహించబోమని మండల టీడీపి నాయకులు మండిపడ్డారు. స్థానిక సింగల్ విండో కార్యాలయంలో ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు జి.కె.ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్, సింగల్ విండో డైరెక్టర్ భరత్, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, విలేకరుల సమావేశంలో వైకాపా నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప పై. మండిపడ్డారు. ఎక్కడ నీ సమన్వయకర్త పోస్టు ఊడుతుందోనని భయపడి, మా శాసనసభ్యులపై అసత్య ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదు. వెంటనే ఈ దుష్ప్రచారాలను మానుకోవాలని హితువు పలికారు.కనివిని ఎరగని రీతిలో మడకశిర నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంటే అదేది కంటికి కనపడనట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని కూటమి ప్రభుత్వం నేరెవరచుతుందని తెలిపారు. హంద్రీనీవా ద్వారా నియోజకవర్గం లోని మడకశిర హరేసముద్రం, మణురు, గుడిబండ చెరువులకు ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు టీడీపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నింపారు, రోళ్ల మండలం లో అభివృద్ధి పనులపైన తాము చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని టైమ్, స్థలం, నీవు చెప్పిన పర్వాలేదు. మమ్మీల్ని చెప్పుమన్న పర్వాలేదన్నారు. దొడ్డేరి దగ్గర కోటి 20 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణం, మల్లాసముద్రం నుంచి హునిషేకుంట గ్రామానికి కోటిన్నర తో నిర్మాణం పనులు చివరి దశకు చేరుకొన్నాయని తెలిపారు. రత్నగిరి లో 30 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం, బస్ సెల్టర్ నిర్మించడం జరిగిందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో వీఓ ప్రజాప్రతినిధి చేసిన అవినీతి ప్రపంచానికే తెలుసున్నారు. మండలానికి ఒకరిద్దరినీ బ్రోకర్ లను పెట్టుకొని డబ్బులు వసూళ్లు చేసిన విషయం వాస్తవం కాదన్నారు గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు వ్యవసాయ బోర్లు వేయించుకోవాలంటే, మీ నాయకుడు దళారులను పెట్టి డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? దీనిపై చర్చకు సిద్ధమా? గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంర్ఫ్ ) చెక్కులను లబ్ధిదారులకు అందకుండా మీ ప్రజాప్రతినిధి కాజేసింది నిజం కాదా? దీనిపై చర్చకు సిద్ధమా? గతంలో అంగన్‌వాడీ కార్యకర్తల నియామకాల్లో ప్రతి పోస్టుకు ?5 లక్షల నుండి ?10 లక్షల వరకు వసూలు చేసింది నిజం కాదా? ఆధారాలతో సహా నిరూపించడానికి మేము సిద్ధం... నీవు చర్చకు సిద్ధమా? కూటమి ప్రభుత్వంలో సీసీ రోడ్లు, తాగునీటి బోర్లు, రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎస్సీ/ఎస్టీ/బీసీలకు స్మశానవాటికలు ఏర్పాటు చేశాం. తాగునీటి సమస్య తలెత్తకుండా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు ఆధ్వర్యంలో మండలంలో ప్రతి గ్రామానికి బోర్లు తవ్వించి మోటర్లను అమర్చడం జరిగిందన్నారు. మేము చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. మడకశిర నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎక్కడ వచ్చినా తక్షణమే స్పందించి, 24 గంటల్లో ప్రజలకు నీరు అందిస్తున్నాం. మీ సమన్వయకర్త పోస్టు పోతుందనే భయంతో మా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు పై నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోము, సహించబోము నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఘాటుగా హెచ్చరించారు. తాము చేసిన అభివృద్ధి పనుల ఆధారాలతో వస్తాం. మీరు గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో తీసికెరండి. మడకశిర పట్టణ నడిబొడ్డున మీరు ఎక్కడకి రమ్మన్నా వచ్చి చర్చించడానికి మేము సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, నాయకులు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా విగ్రహాల పంపిణీ చేసిన చప్పిడి సోదరులు



**టి సుండుపల్లి సెప్టెంబర్ 13సీమ వార్త** పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా సుండుపల్లి మండల వ్యాప్తంగా ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ చప్పిడి రాజా నాయుడు, చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షుడు రమేష్ నాయుడు, యువ నాయకుడు చప్పిడి ధనుష్ నాయుడు పాల్గొని ప్రజలకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల ప్రజలు వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా జరుపుకోవాలని కోరారు. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా నీటి కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని తెలిపారు. ప్రకృతిని పరిరక్షిస్తే పచ్చదనం పెరిగి, పర్యావరణ సమతుల్యతకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాకీ లేకుండానే ట్రాఫిక్ కంట్రోల్ - తాడిపత్రి ఎమ్మెల్యే సింప్లిసిటీకి ఫిదా



**తాడిపత్రి, సెప్టెంబర్ 13 సీమ వార్త:** తాడిపత్రి పట్టణంలో వినాయక చవితి వేడుకల సందర్భంగా భారీగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా తాడిపత్రి పట్టణంలో జనసందడి ఒక్కసారిగా పెరిగింది. భారీగా వాహనాలు రోడ్లపైకి రావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి స్వయంగా ట్రాఫిక్‌లోకి దిగారు.వాహనాలను ఒక్కొక్కటిగా క్రమబద్ధీకరిస్తూ రాకపోకలకు అంతరాయం లేకుండా దగ్గరుండి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే స్వయంగా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే స్వయంగా ట్రాఫిక్ క్లియర్ చేయడంపై వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల నేపథ్యంలో పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. పండుగ వేళ ప్రజలంతా సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

## ప్రజలు ప్రశాంతంగా వినాయక చవితి పండుగను జరుపుకోవాలి



**లేపాక్షి సెప్టెంబర్ 13 సీమ వార్త :** మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పర్వదిన వేడుకలను జరుపుకోవాలని రూరల్ సీఐ జనార్ధన్ స్థానిక ఎస్సై నరేంద్ర ప్రజలకు సూచించారు. ఆదివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక చవితి పండుగ సందర్భంగా శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఘనంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి కమిటీ సభ్యులు చూసుకోవాలన్నారు. ఏవైనా గొడవలు ఘర్షణలు పాల్పడితే విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని లేనిచో చర్యలు ఉంటాయని తెలిపారు. పండుగను ఘనంగా జరుపుకోవాలని, వినాయక ప్రతిమల పోలీసులు సూచించిన నిబంధనల మేరకు నడుచుకోవాలని తెలియజేశారు.

## ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలి ఎస్ఐ మహేష్



**టి సుండు పల్లి సెప్టెంబర్ 13 సీమ వార్త** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి డీజేలు, ఆర్కెస్ట్రాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని సుండుపల్లి ఎస్సై మహేష్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విగ్రహ ప్రతిష్ఠ, నిమజ్జన కార్యక్రమాల్లో డీజేలు, ఆర్కెస్ట్రాలకు ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. ప్రతి వినాయక మండపానికి పోలీసుల అనుమతి తప్పనిసరని, అనుమతి పొందిన మండపాలకు క్యూఆర్ కోడ్ జారీ చేస్తామని తెలిపారు. పోలీసులు మండపాలను తనిఖీ చేసి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తారని చెప్పారు. ఒమండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో ఎంతమంది వెళ్తున్నారు, ఎంతమంది తిరిగి వస్తున్నారనే విషయాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించాలని, చిన్నపిల్లలను నిమజ్జన కార్యక్రమానికి తీసుకెళ్లకుండా జాగ్రత్త వహించి ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని ఎస్ఐ మహేష్ తెలిపారు.

## బొజ్జ గణపయ్యకు భలే గిరాకిలికిటకిటలాడిన దుకాణాలు





**ఓబులదేవరచెరువు (సెప్టెంబర్14)సీమవార్త:** వినాయక చవితి పండగ సందర్భంగా బుజ్జి బొజ్జ గణపయ్యలకు భలే గిరాకీ ఏర్పడింది. సెప్టెంబర్ 14న సోమవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రమైన ఓడి చెరువులో వినాయకుని బొమ్మలు,కిరాణా సరుకులు కొనుగోలు చేసేందుకుదు పెద్ద సంఖ్యలో జనాలు రావడంతో దుకాణాలు కిటకిటలాడాలి.పెద్ద గణేష్ విగ్రహాలను గ్రామంలోని వీధుల్లో మండపాలు ఏర్పాటు చేసి ప్రతిష్టించారు. అయితే ఇళ్లల్లో ప్రత్యేక పూజలు చేసుకునేందుకు బుజ్జి గణపయ్యలను కొనుగోలు చేశారు. దీంతోపాటు పూజలు నిర్వహించేందుకు పళ్ళు,పూలకు అత్యధిక డిమాండ్ ఉండడంతో దుకాణదారులు ధరలు ఎక్కువగా పెంచేశారు. దీంతో వినియోగదారులు ధరలు పెంచడంపై విస్మయం వ్యక్తం చేశారు.ఏది ఏమైన పటికి వినాయక చవితి పండుగ నేపథ్యంలో ప్రతి వస్తువు ధరలు అమాంతం పెరిగిపోయాయి.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నేతలు



**మడకశిర సెప్టెంబర్ 13 సీమ వార్త** మండల పరిధిలోని ఛత్రం పంచాయతీ మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ కుమార్ కుమార్తె పరిమళ వివాహం మడకశిర సమీపంలోని ఈరమాలమ్మ ఆలయంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం పలారం డీలర్ గిరీష్ వివాహం మేళావయి రంగనాథ స్వామి దేవాలయంలో, అలాగే జిల్లెడుగుంటకు చెందిన మీసేహనుమంతే గౌడ్ కుమార్తె ప్రియాంక వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయాల నిర్మాణానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందజేత



**టి సుండుపల్లి సెప్టెంబర్ 13సీమ వార్త** గ్రామాల ఆధ్యాత్మిక అభివృద్ధికి అండగా నిలుస్తూ రెండు దేవాలయాల నిర్మాణానికి రూ.20 లక్షల ఆర్థిక సహకారం అందించారు. సుండుపల్లి మండలం కుప్పగుంటపల్లె, హరిజనవాడ గ్రామాల్లో మౌర్యా రెడ్డి సహకారంతో శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో రెండు ఆలయాల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఒక్కో ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహకారం అందించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తమ ఆధ్యాత్మిక అవసరాలకు సహకారం అందించిన మౌర్యా రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, స్థానికులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆర్గనైజింగ్ కార్యదర్శి కి నియామక పత్రం అందజేత



**మడకశిర సెప్టెంబర్ 13 సీమ వార్త** ఆంధ్రప్రదేశ్ మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన శుభ సందర్భంగా మాదిగల ఆరాధ్య దైవం మాదిగ జాతి ముద్దుబిడ్డ పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా ఆదివారం నియామక పత్రం అందుకుంటున్న శుభ సందర్భంగా మడకశిర దళిత జాతి ముద్దుబిడ్డ కె .భూతన్న కి హృదయపూర్వకమైన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని ఈ సందర్భంగ భూతన్న కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన శుభ కార్యక్రమంలో వైకాపా నాయకులు



**మడకశిర సెప్టెంబర్ 13 సీమ వార్త** పట్టణానికి చెందిన మాజీ వాల్మీకి సంఘం అధ్యక్షులు లేట్ చింతపండు ఆంజనేయులు కుమారులు వాల్మీకి సంఘం అధ్యక్షులు మెహన్ ఆహ్వానం మేరకు ఆంజనేయులు ప్రైమ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మడకశిర నియోజకవర్గం సమన్వయ కర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డి . ఈ సందర్భంగా మెహన్ దంపతులకు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీ రాములు పట్టణ కన్వీనర్ ఓం కుమార్ రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ కార్యదర్శి నాగ భూషణ్ రెడ్డి, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి నీలకంఠపురం తిప్పేస్వామి, రాష్ట్ర ఎస్సి సెల్ సీనియర్ నాయకులు హనుమంత రాయుడు, పట్టణ ఉపాధ్యక్షుడు గోపి, జిల్లా యువజన విభాగం కార్యదర్శి లక్ష్మి నారాయణ ,జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వసీమ్ బేగ్ ,పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షులు ధను పట్టణ ప్రచారం విభాగం అధ్యక్షులు రఘునందన్, సీనియర్ నాయకులు మున్నా, సూరంగాల నాగరాజు, నవీద్, రాజేంద్ర, నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని సన్మానించిన ఎం ఈ ఎఫ్ నాయకులు



**మడకశిర సెప్టెంబర్ 13 సీమ వార్త** శాసనమండలి సభ్యులు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి గుండుమల తిప్పేస్వామికి ఆదివారం ఎం ఇ ఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే. భూతన్న; మడకశిర పట్టణం బాలాజీ నగర్ నందు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ని ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా కె. భూతన్న మాజీ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వి.ఎన్. మాలింగప్ప తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పే స్వామి ని శాలువా పూలమాలలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అభివృద్ధి ప్రదాత గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ మడకశిర తాలూకా అభివృద్ధికి, షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబ్, వెనుకబడిన కులాలు అత్యధిక శాతంలో ఉన్నాయని వారికి ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నా ఇంటి తలుపులు 24ఐ7 తెరిచే ఉంటాయని ప్రజా సంక్షేమమే నా జీవిత గమ్యం లక్ష్యం అని తెలియచేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ యోగివేమన ఆలయంలో వినాయకుడిని దర్శించేందుకు భక్తులకు ఆహ్వానం...





**గాండ్లపెంట సెప్టెంబర్ 11 సీమ వార్త.....** మండల పరిధిలోని కటారుపల్లి గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ యోగివేమన ఆలయానికి వినాయక చవితి సందర్భంగా భక్తులకు ఆలయ నిర్వాహకులు ఆహ్వానం పలికారు. వినాయకుడిని దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయాన్ని వివిధ రకాల పూల తోరణాలు, పండ్ల మొక్కలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయం ముందు ప్రత్యేక ముఖద్వారాన్ని ఏర్పాటు చేసి భక్తులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. ఆలయ ప్రాంగణాన్ని అందంగా అలంకరించడంతో పండుగ వాతావరణం నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఐదు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు కుటుంబ సమేతంగా కటారుపల్లికి తరలివచ్చి శ్రీ యోగివేమన స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## గౌరీ పండుగ సందర్భంగా అక్కచెల్లెమ్మలకు చీరల పంపిణీ

**మడకశిర సెప్టెంబర్ 13 సీమ వార్త** నియోజకవర్గం పరిధిలోని అగళి మండలం రామాపురం గ్రామంలో టీడీపీ నాయకుడు జయరాం ఆధ్వర్యంలో గౌరీ పండుగ సందర్భంగా గ్రామంలోని ప్రతి అక్కచెల్లెమ్మలకు పసుపు--కుంకుమతో ఆదివారం చీరలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరై అక్కచెల్లెమ్మలకు చీరలు అందజేసి గౌరీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచ్చు యాదవ్,టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న వృక్ష సంపదకు నీరందించాలి

-- క్రీడా మైదానంలోని చెట్ల పరిరక్షణకు వాకర్స్ విజ్ఞప్తి

-- ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని కోరుతున్న స్థానికులు





**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 13, సీమవార్త:** వర్షాభావ పరిస్థితులతో పచ్చదనం కరువవుతున్న నేపథ్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోని వృక్ష సంపదను కాపాడేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని వాకర్స్ కోరుతున్నారు. మైదానం చుట్టూ ఉన్న వేప తదితర చెట్లు నీరు అందక ఆకులు వాడిపోయి ఎండిపోయే దశకు చేరుకోవడం పర్యావరణంపై ఆందోళన కలిగిస్తోంది.క్రీడా మైదానానికి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే సీనియర్ సిటిజన్లతో పాటు చిన్నారులు, క్రీడాకారులకు ఈ చెట్లు నీడనిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. అయితే ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో చెట్లకు తగినంత నీరు అందక పచ్చదనం తగ్గిపోతోందని వాకర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వర్షాభావంతో వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న తరుణంలో, ఉన్న పచ్చదనాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా మారిందని వారు పేర్కొంటున్నారు. చెట్లు పూర్తిగా ఎండిపోయేలోపు మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖలు స్పందించి క్రీడా మైదానంలోని వృక్షాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని కోరుతున్నారు. కనీసం కొన్ని రోజులపాటు క్రమం తప్పకుండా నీరు అందిస్తే వాడిపోతున్న చెట్లు తిరిగి పచ్చదనాన్ని సంతరించుకునే అవకాశం ఉందని వాకర్స్ అభిప్రాయపడుతున్నారు. పట్టణంలో ఉన్న పచ్చదనాన్ని పరిరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని, అధికారులు ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వాణిజ్య సముదాయం భవనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



**మడకశిరసెప్టెంబర్ 13 సీమ వార్త** పట్టణంలోని వాల్మీకి సంఘం అధ్యక్షుడు మోహన్ నూతనంగా నిర్మించిన వాణిజ్య సముదాయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు హాజరై, జ్యోతి ప్రజ్వలనం చేసి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్ కు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు: రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాసమూర్తి, కుంచిటి ఒక్కలిగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర రూరల్ కన్వీనర్ నాగరాజు పార్లమెంట్ అధికారిక ప్రతినిధి (స్పోక్స్ పర్సన్)భక్తర్ -- మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహరాజా -- మాజీ మున్సిపల్ చైర్మన్ తిజమ్మరాజు -- మడకశిర జనరల్ సెక్రటరీఉమాశంకర్ -- మాజీ కౌన్సిలర్ విక్రమ్, రఘురామ్, రవీంద్రారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, స్థానిక ప్రజలు నూతన భవన యజమాని మోహన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆదర్శం

మూడేళ్లుగా మట్టి గణపతుల పంపిణీ - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రశంసలు




**తాడిపత్రి సెప్టెంబర్ 13 సీమ వార్త** : పర్యావరణ పరిరక్షణలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆదర్శంగా నిలుస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో అనంతపురం ప్రెస్ క్లబ్ వద్ద జిల్లా అధ్యక్షుడు రేపటి రామాంజనేయులు ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు, మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించరు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నగర ప్రజలకు, జర్నలిస్టులకు స్వయంగా విగ్రహాలు, మొక్కలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ గత మూడేళ్లుగా నిర్విరామంగా మట్టి విగ్రహాలు, మొక్కలు పంపిణీ చేస్తూ ప్రజల్లో పర్యావరణంపై చైతన్యం నింపుతోందని ప్రశంసించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకం వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని, పర్యావరణాన్ని కాపాడుకోకపోతే ఎల్ నినో వంటి విపత్తులు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారని, సోలార్, విండ్ పరిశ్రమలతో పాటు కార్బన్ క్రెడిట్ ట్రేడింగ్ స్కీంను ఏపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

.

## వివాహాలు, నామకరణం, గృహప్రవేశ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి





**మడకశిర సెప్టెంబర్ 13 సీమ వార్త** నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని అగళి మండల కేంద్రంలోని ఆర్‌కే కల్యాణమండపంలో పి బ్యాడిగేర రంగనాథప్ప కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అమరాపురం మండలం బంగారపాళ్య డీలర్ తిప్పేస్వామి మనుమరాలి నామకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. తదుపరి మడకశిర పట్టణంలో చింతపండు లేట్ ఆంజనేయులు కుమారుడు చింతపండు మోహన్ నూతన ఆంజనేయులు ప్రైమ్ గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు ఘనంగా ఘన సన్మానం:



**ఎం ఈ ఎఫ్ మడకశిర సెప్టెంబర్ 13 సీమ వార్త** ఆంధ్రప్రదేశ్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా కె. భూతన్న మాజీ జిల్లా ఎం ఈ ఎఫ్ కార్యదర్శి మాలింగప్ప మడకశిర తాలూకా అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న అణగారిన వర్గాల ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ని పూలమాలలు, శాలువాతో ఆదివారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మడకశిర తాలూకా శాసనసభ్యులు గౌరవనీయులు ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ ఎస్సీ కులములో ఏ బి సి డి వర్గీకరణ కోసం శాసనసభలో షెడ్యూల్ కులాల శాసనసభ్యులు అందరినీ ఒకే తాటిపై తీసుకువచ్చి 70 సంవత్సరాల సమస్యను శాశ్వతంగా, శాంతి యుతంగా పరిష్కరించి మాదిగ జాతి విద్యా ఉద్యోగాల్లో సౌకర్యాలు పొందుటకు కృషి చేశానని, అలాగే సాంఘిక, ఆర్థిక, రాజకీయాలలో సమానత్వం తీసుకురావడానికి నా జీవిత కాలం భగీరథ ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మడకశిర మండల టిడిపి కన్వీనర్ నాగరాజ్, రవికుమార్ చైర్మన్ రాజు, పుట్టకామప్పఉమా శంకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆదినారాయణ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు



**మడకశిర సెప్టెంబర్ 13 సీమ వార్త** నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం పలారం గ్రామంలో ఆదివారం డీలర్ గిరీష్ వివాహం వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ డి శ్రీనాథ్ , క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్ యాదవ్. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సార్వటయ్య స్వామి రాజశేఖర్ కే నాగభూషణరావు చంద్రప్ప హనుమేష్ రవిచంద్ర ఎస్సీ కాలనీ సన్న నరసప్ప హనుమంతు పలారం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దళితవాడ గణపతికి.. బీసీ నేత మనోహర్ విరాళం.



**గోరంట్ల సెప్టెంబర్ 13 సీమ వార్త** గోరంట్ల మండలం పాలసముద్రం ఎస్ సి.కాలనీ నందు ఆదిజాంబవంతా వినాయక సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయటం జరుగుతుంది ఈ సంవత్సరం వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహ ఏర్పాటు కు బి. ఏ. మనోహర్ వినాయక విగ్రహం కొరుకు రూ,16 వేలు రూపాయాలు విరాళంగా కాలనీ వాసుల సమక్షం లో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎస్ సి కాలనీ వాసులు యువత ఆనందం హర్షం వ్యక్తపరుస్తూ మనోహర్ కి అయన కుటుంబానికి ఆ వినాయక దివ్యశిస్సులు వుండాలని మనసారా కోరుతూ ఎషె కాలనీ వాసులు ఈ కార్యక్రమం లో స్టూడియో మూర్తి పాల్గొన్నారు భవిష్యత్తులో అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తాం అని హామీ ఇవ్వటం జరిగింది. కాలనీవాసులు భవిష్యత్తులో మీకు మేము అండగా ఉంటాము అని హామీ ఇవ్వటం జరిగింది.

## మద్యం షాపుల రెన్యువల్ నిమిత్తం గెజిట్ విడుదల

- ఎక్సైజ్ సి ఐ చంద్రమణి



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 13 సీమవార్త** ప్రభుత్వ ఆదేశాల మేరకు 18 ఓపెన్ క్యాటగిరి, రిజర్వ్ కేటగిరి ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మద్యం షాపుల రెన్యువల్ నిమిత్తం గెజిట్ విడుదల చేయడం జరిగిందని ఎక్సైజ్ చంద్రమణి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 12వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఆన్లైన్ హైబ్రిడ్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. లైసెన్స్ ఫీజు మొత్తంలో 38 శాతం రెన్యువల్ ఆర్ఈటి మొత్తమును చెల్లించవలసి ఉంటుంది అని తెలిపారు. దీనికి అదనంగా 2026-27 సంవత్సరమునకు మొత్తం లైసెన్స్ ఫీజును ఏక మొత్తంలో గాని లేక ఆ ఈ టి ఓ పి 1/4 మొత్తముగా గాని చెల్లించాలన్నారు. అదేవిధంగా తమ పర్మిట్ రూమ్ లైసెన్స్ ఫీజులో మూడవ వంతు చెల్లించవలెనని తెలిపారు. తదుపరి ప్రాసెసింగ్ ఫీజు మొత్తము కమిషన్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారికి ఐదు వేల రూపాయలు డి డి రూపంలో చెల్లించాలన్నారు. అర్హులైన లైసెన్స్ దారులకు 6/10/2026 నుండి30/09/2027 వరకు మద్యం అమ్మకమునకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## కూటమి నాయకులు వ్యక్తిగత దూషణలు మాని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి




**మడకశిర సెప్టెంబర్ 13 సీమ వార్త** కూటమి నాయకులు వ్యక్తిగత దూషణల మాని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని వైకాపా నాయకులు హితవు పలికారు. వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వ నాయకులకు వైఎస్సార్‌సీపీ నాయకుల కౌంటర్ ఇచ్చారు. ఆదివారం మండల కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ కూటమి నాయకులు వ్యక్తిగత దూషణలు మాని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. నియోజకవర్గంలోని పలు కాలనీల్లో తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, నీటి కోసం మహిళలు రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, పశువులకు మేత కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మడకశిర నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీటిని నింపి అభివృద్ధి చేసి చూపించాలని సవాల్ విసిరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రశ్నిస్తుంటే, వాటికి సమాధానం చెప్పకుండా కూటమి నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగడాన్ని తీవ్రంగా ఖండించారు. అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలు మాని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప రైతుల సాగునీటి సమస్యలు, సంక్షేమ పథకాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. అయితే వాటికి సమాధానం చెప్పకుండా కూటమి నాయకులు ఈరలక్కప్ప ని 'గొడ్డలి పార్టీ' అంటూ విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కూటమి నాయకులు వ్యక్తిగత విమర్శలు మాని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి అభివృద్ధి చేసి చూపించాలని సూచించారు. ప్రజా సమస్యలపై వైఎస్సార్‌సీపీ నాయకులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హంద్రీ--నీవా కాలువ ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేశారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి హయాంలో నియోజకవర్గంలోని చెరువులను నింపేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. హంద్రీ--నీవా కాలువ ద్వారా అమరాపురం వరకు నీరు అందించాలనే ఉద్దేశంతో నిధులు కూడా విడుదల చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏదైనా అభివృద్ధి కార్యక్రమం చేపడితే తాము కూడా సహకరిస్తామని, వ్యక్తిగత విమర్శలు మాని అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయాల కోసం ప్రెస్‌మీట్లు పెట్టడం సరికాదు రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు హనుమంతు మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీని "గంజాయి పార్టీ"గా అవమానించడం ఎంతవరకు సమంజసమని కూటమి ప్రభుత్వ నాయకులను ప్రశ్నించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టకుండా, స్థానిక ఎన్నికల కోసం రాజకీయ పాకులాటకు పాల్పడుతూ ప్రెస్‌మీట్లు పెట్టడం సరికాదని ఆయన విమర్శించారు. "నేను అభివృద్ధి చేసి ఉంటేనే నాకు ఓటు వేయండి" అని దమ్ము, ధైర్యంతో ప్రజలను కోరిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు. అలాంటి ప్రజా నాయకుడిని విమర్శించే నైతిక హక్కు కూటమి నాయకులకు లేదని హనుమంతు అన్నారు. జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నరసింహా మాట్లాడుతూ ఈరలక్కప్ప ని విమర్శించే స్థాయి మండల కన్వీనర్‌కు లేదని, ఆయనతో మాట్లాడాలంటే సంబంధిత స్థాయి నాయకులు మాట్లాడాలని అన్నారు. గౌడనహల్లి ప్రాంతంలో నీటి సమస్యలపై కూటమి నాయకులు మాట్లాడుతున్నారని, అయితే గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి హయాంలో ఎస్సీ కాలనీలో బోరు వేయించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని, బెల్ట్ షాపుల ఏర్పాటే అభివృద్ధి కాదని విమర్శించారు. ప్రజల నీటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మడకశిర పట్టణ యువజన విభాగ అధ్యక్షుడు ఎస్. బాబు మాట్లాడుతూ ఈరలక్కప్ప తన పదవిని కాపాడుకోవడానికి ప్రెస్‌మీట్ పెట్టారని కూటమి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈరలక్కప్ప గారికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని, పదవి కోసం కాకుండా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే ప్రెస్‌మీట్ నిర్వహించారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో యువత, విద్యార్థులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల అమలుపై ప్రశ్నలు సంధించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1,500, నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చి, వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం, అరెస్టులు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. మడకశిర నియోజకవర్గంలోని చెరువులను హంద్రీ--నీవా ద్వారా సంవత్సరానికి కనీసం రెండుసార్లు నింపాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

## సీమ మానవ హక్కుల సంఘం లో... భక్తవత్సలం ఛాన్స్.

.... నూతన జిల్లా కమిటీలో...ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎంపిక.



**గోరంట్ల సెప్టెంబర్ 13 సీమ వార్త** అనంతపురం లోని రాజీవ్ యువజన కేంద్రం నందు పి హెచ్ ఆర్ సి జాతీయ అధ్యక్షుడు నాగేంద్ర, రాయలసీమ అధ్యక్షులు రమేష్ బాబు, స్టేట్ సెక్రటరీ రఫీ ఆధ్వర్యంలో రాయలసీమ పి హెచ్ ఆర్ సి కమిటీ హానరబుల్ ప్రెసిడెంట్ గా ప్రిన్సిపల్ డాక్టర్ వీరభద్రప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ప్రిన్సిపల్ భక్తవత్సలం కమిటీ మెంబెర్ గా హిందూపురం మునిసిపల్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ శంకరలను ఎక్కగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భాద్యతను గుర్తుంచుకుని సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను గుర్తించి ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలని భాద్యతతో మెలగాలని సమాజాసేవే పరామవదిగా పని చేయాలని, మనం నిజాయితీతో సేవ చేస్తూ వెళ్తే సమాజం గుర్తిస్తుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు నాగేంద్ర , స్టేట్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ లాయర్ పద్మజ, స్టేట్ సెక్రటరీ రఫీ , రాయలసీమ ప్రెసిడెంట్ రమేష్ బాబు , టీడీపీ నాయకులు పూల బాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ శర్మాస్ వలితదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మారెమ్మ దేవి భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ

-భక్తి గీతాల రచయిత కి ఘన సన్మానం






**గోరంట్ల సెప్టెంబర్ 13 సీమ వార్త.** మండలంలోని గుమ్మయ్యగారిపల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ మారెమ్మ దేవి భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గోపూజతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్నారు. అలాగే ప్రతినెల ఉచిత గుండె, కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గోరంట్ల మండలం వానవోలు గ్రామపంచాయతీ పరిధిలోని తాటిమాకులపల్లికి చెందిన ప్రముఖ రచయిత నరెద్దుల రాజారెడ్డి శ్రీ మారెమ్మ దేవిపై భక్తి గీతాలను రచించారు. వినాయక చవితి సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ భక్తి గీతాల ఆడియోను ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భక్తి గీతాలను రచించిన నరెద్దుల రాజారెడ్డిని శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ తరఫున శాలువా, పూలమాలతో సత్కరించి మెమెంటో అందజేశారు. కార్యక్రమానికి కోన ఆశ్రమం పీఠాధిపతి దత్తగిరి నంద స్వామీజీ, వేదవ్యాసుడు, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ పొగాకుల సోమశేఖర్, సుధాకర్ రెడ్డి, పుటక శంకర, సాఫ్ట్‌వేర్ రంగానికి చెందిన విజయ్ కుమార్, సాయినాథ్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రాజు, పులేరు హరి, సుబ్బరాయుడు, సూరి, వెంకటేశు తదితరులు హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు, అతిథులకు కాజాపురం నారాయణస్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ కార్యక్రమంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## బాధితునికి ఆర్థిక సాయం అందించిన టిడిపి నేత శామీర్



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 13 సీమవార్త :** పట్టణంలోని 12వ వార్డులోని లోనికోట ప్రాంతానికి చెందిన మహమ్మద్ రఫీ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న లోనికోట టిడిపి ఇంచార్జ సమీర్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. బాధితుడి పరిస్థితిపై వెంటనే స్పందించిన పరిటాల శ్రీరామ్ తన వంతు సహాయంగా రూ. 5,000/- (ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. నాయకుల ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని బాధితుడు మహమ్మద్ రఫీకి అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు పరిటాల శ్రీరామ్ కి , లోనికోట టిడిపి ఇంచార్జ్ సమీర్ తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తమ కష్టకాలంలో అండగా నిలిచిన టిడిపి నాయకుల దాతృత్వాన్ని స్థానిక ప్రజలు అభినందించారు.

## ధర్మవరం ఏపీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 13 సీమవార్త :** ఉమ్మడి అనంతపురం జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షులు రేపటి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ ఆదేశాల మేరకు... ధర్మవరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన,ధర్మవరం ఏపీడబ్ల్యూ జేఎఫ్ డివిజన్ నూతన కమిటీని గౌరవ అధ్యక్షులు కె. మురళీగౌడ్ నేతృతములో ఏకగ్రీవంగా కమిటీను అందరి ఆమోదం మేరకు తీర్మానం చేయడం జరిగింది.డివిజన్ కమిటీ.... గౌరవాధ్యక్షులు - సి.మురళీ గౌడ్,అధ్యక్షులు బి.వెంకటేశ్వర చౌదరి,ఉపాధ్యక్షులుగా - జి రాజా,పి.నాగార్జున,ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి - గంటపార నాగరాజు,సహాయ కార్యదర్శిలు- శ్రీనాథ్ గౌడు , మంజునాథ్, కోశాధికారి - ఎస్. అబ్దుల్లా,కార్యవర్గ సభ్యులు- కోటి వెంకటేష్,సుబ్రహ్మణ్యం, నరసింహమూర్తి, బాబయ్య, దేవేంద్ర, మల్లికార్జున, చెన్నప్ప లను నియమించడం జరిగింది.తదుపరి వినాయక చవితి పండుగ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఆధ్వర్యంలో సభ్యులందరికీ నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.

## బిజెపి మహిళలకు కానుక......పసుపు కుంకుమతో పట్టు చీర.

....అందజేసిన బిజెపి మండల అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ

----వినాయక చవితి సందర్భంగా బీజేపీ మహిళలకు ఆత్మీయ సత్కారం





**గోరంట్ల సెప్టెంబర్ 13 సీమ వార్త** గోరంట్ల మండలంలో భారతీయ జనతా పార్టీలో అనేక సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేస్తున్న మహిళలకు వినాయక చవితి సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ, ఆయన సతీమణి ఆధ్వర్యంలో పసుపు కుంకుమ, పట్టుచీరలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలను తమ స్వగృహానికి ఆహ్వానించి సాంప్రదాయ పద్ధతిలో పసుపు కుంకుమ పెట్టి, పట్టుచీరలు అందజేసి ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న మహిళలను గౌరవించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలకు సాంప్రదాయబద్ధంగా పసుపు కుంకుమ, పట్టుచీరలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకురాలు లక్ష్మీదేవి, మార్కెట్ డైరెక్టర్ రామాంజనమ్మ, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు పార్వతీబాయి, శాంతమ్మ, అలివేలు, మండల ప్రధాన కార్యదర్శి బజంత్రి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఆణి ముత్యాలకు......ప్రోత్సాహకర అవార్డు.

.... సత్య సాయి జిల్లా టాపర్ కాశి వెన్యా సౌపర్ణిక కు బహుమతి అందజేత.



**గోరంట్ల సెప్టెంబర్ 13 సీమ వార్త.** ప్రతి యేటా అత్యంత వెనుకబడిన మాదిగ(చమార్) విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ లో ని 28 జిల్లాల వారికి అందజేసే నగదు పారితో షిక ప్రోత్సాహక అవార్డ్ ల కార్యక్రమం విజయవాడ లోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శని వారం జరిగిన ఈ సన్మాన కార్యక్రమం లో భాగంగా పెనుగొండ బహుజన చైతన్య వేదిక శ్రీ శివరామ కృష్ణ స్పాన్సర్ చేసిన 10,000 రూపాయలను ఎం ఈ ఎఫ్ నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ మధుసూదన్ బాబు చేతుల మీదుగా ఈఈఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె పోగు రవిరాజు ఆధ్వర్యంలో ద్రావిడ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ అక్కినేని చిన్నమల్లయ్య , శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రొఫెసర్ సలికినీడు కిషోర్ గోరంట్ల కు చెందిన కాశీ వెన్య సౌపర్ణిక కు 589 మార్కుల తో సత్య సాయి జిల్లా టాపర్ గా బహుమతి అందజేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఉన్నత స్థాయికి ఎదిగే వరకు విశ్రమించ కూడదని ప్రోత్సహిస్తూ ముఖ్య అతిధులు అయిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మరియు ఏపీఎస్సీ కమిషన్ చైర్మెన్ కే ఎస్ జవహర్ పాల్గొన్నారు

# కొండా సురేఖకు 'పెద్ద బాధ్యత' ఏంటది?



**వరంగల్:** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. శనివారం సాయంత్రమే వారు హనుమకొండలోని రాంనగర్ నివాసానికి చేరుకున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. ఇప్పటికే కార్యకర్తలకు ఫోన్ చేసి సమావేశానికి హాజరు కావాలని కొండా మురళి సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఈసమావేశంలో నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యక్రమాలు, స్థానిక సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా రానున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో.. కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకోవడంతోపాటు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

**కీలక బాధ్యత అప్పగిస్తారా?**

సమావేశం అనంతరం కొండా సురేఖ ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం. అక్కడ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను కలిసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈపర్యటనకు సంబంధించి అధికారిక సమాచారం ఇంకా వెలువడాల్సి ఉంది. ఢిల్లీలో పార్టీ సంస్థాగత వ్యవహారాలు, తెలంగాణ రాజకీయ పరిస్థితులు, వరంగల్ ప్రాంతంలో పార్టీ బలోపేతం వంటి అంశాలపై చర్చ జరిగే అవకాశముందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే, సురేఖకు కీలక బాధ్యత అప్పగించే అంశంపై పార్టీ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పార్టీకి సంబంధించిన ఏదైనా ముఖ్యమైన బాధ్యతను అప్పగించనున్నారా? లేక పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో ప్రత్యేక పాత్ర కల్పించనున్నారా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. దీనిపై స్పష్టత రావాలంటే ఢిల్లీ పర్యటన పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిందేనని నాయకులు అంటున్నారు.

**రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ**

ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ కొండా దంపతులతో మాట్లాడారు. ఈనేపథ్యంలో ఈ అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఆ భేటీలో రాష్ట్ర రాజకీయాలు, పార్టీ పరిస్థితులు, కొండా దంపతుల రాజకీయ పాత్రపై చర్చ జరిగినట్లు సమాచారం. అప్పటి నుంచే సురేఖకు పార్టీపరంగా కొత్త బాధ్యత దక్కవచ్చనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. మరోవైపు, కొండా దంపతులకు వరంగల్ జిల్లాలో ఉన్న రాజకీయ ప్రభావాన్ని పార్టీ అధిష్టానం పరిగణనలోకి తీసుకుంటోందని వారి అనుచరులు భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు, కేడర్‌ను సమన్వయం చేసేందుకు సురేఖ సేవలను వినియోగించుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, ఇవన్నీ ప్రస్తుతానికి పార్టీ వర్గాల్లో జరుగుతున్న చర్చలేనని, అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే అసలు విషయం స్పష్టమవుతుందని నాయకులు చెబుతున్నారు. దీంతో ఆదివారం రాంనగర్‌లో జరగనున్న కార్యకర్తల సమావేశం, అనంతరం కొండా సురేఖ ఢిల్లీ పర్యటనపై ఉత్కంఠ నెలకొంది. సమావేశంలో కొండా దంపతులు చేసే వ్యాఖ్యలు, ఢిల్లీ పర్యటనపై వెల్లడించే వివరాలు, పార్టీ అధిష్టానంతో జరిగే చర్చలపై కాంగ్రెస్ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# వడివడిగా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు పనులు

**డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియ వేగవంతం**

**వారం రోజుల్లో ముగ్గురు నోడల్ అధికారుల నియామకం**

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఆధ్వర్యంలో సమీక్ష**



**న్యూఢిల్లీ:** రక్షణ, వాణిజ్యపరంగా అత్యంత వ్యూహాత్మకమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులను వేగంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టు పురోగతిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో శనివారం ఢిల్లీలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ భేటీలో పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రాజెక్టు అమలును పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు రక్షణ శాఖ, పౌరవిమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వం నుంచి ఒక్కో నోడల్ అధికారిని వచ్చే వారంలోగా నియమించాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే ప్రాజెక్టు డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తీర్మానించారు. ఉత్తర తెలంగాణలో పౌర విమానయాన మౌలిక వసతుల కల్పనతోపాటు ప్రాంతీయ వైమానిక అనుసంధాన మెరుగుదలకు ఈ ప్రాజెక్టు బాటలు వేస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**రక్షణ శాఖ సంపూర్ణ సహకారం..**

దేశ రక్షణపరంగా వ్యూహాత్మక ప్రాంతమైన ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ అభివృద్ధికి రక్షణ శాఖ సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా కీలక ముందడుగు పడిందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 17న రక్షణ, పౌర విమానయాన శాఖల అధికారులు ఆదిలాబాద్ విమానాశ్రయ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ కోసం 2.75 కిలోమీటర్ల పొడవైన రన్‌వే నిర్మాణం అవసరమని తేల్చారు. ప్రస్తుతం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధీనంలో 369.45 ఎకరాల భూమి అందుబాటులో ఉండటంతో ప్రాజెక్టు పూర్తిస్థాయి అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూసేకరణ చేయాలని అధికారులు నిర్ణయించారు.

# పెసరకు దక్కని మద్దతు ధర

**రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 1.60 లక్షల ఎకరాల్లో పెసర సాగు**

**ప్రభుత్వ కేంద్రాలు ఏర్పాటు కాక వ్యాపారుల ఇష్టారాజ్యం**

**నాఫెడ్‌కు లేఖ రాసి చేతులు దులుపుకున్న మార్క్‌ఫెడ్**



ఖమ్మం: ఎల్‌నినో ప్రభావంతో సరైన వర్షాలు లేకున్నా, అడపాదడపా కురిసిన వర్షాలతో సాగు చేసిన పెసర పంటకు మద్దతు ధర దక్కడం లేదు. ప్రభుత్వ పరంగా కొనుగోళ్లు లేక కేంద్ర ప్రభుత్వం క్వింటాకు నిర్ణయించిన రూ.8,780 ధర దక్కక, వ్యవసాయ మార్కెట్లలో వ్యాపారుల తీరుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో పెసర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్‌కు మార్క్‌ఫెడ్ లేఖ రాసి చేతులు దులుపుకుంది.

**గణనీయంగా పెరిగిన సాగు**

రాష్ట్రంలో పెసర సాధారణ సాగు విస్తీర్ణం 64,610 ఎకరాలుగా అంచనా వేశారు. గత ఏడాది 61,348 ఎకరాల్లోనే సాగైంది. కానీ ఈసారి అంచనాలకు మించి 1,60,182 ఎకరాల్లో సాగు చేశారు. వర్షాభావంతో మెట్టతోపాటు తరి పంటలు లేని చోట రైతులు పెసర సాగు చేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. గత ఏడాదితో పోలిస్తే 98,834 ఎకరాల్లో అదనంగా పంట సాగవగా.. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో విస్తీర్ణం ఎక్కువగా ఉంది. పంట చేతికి వచ్చి నూర్పిడి చేస్తున్న రైతులు వ్యవసాయ మార్కెట్లకు తీసుకొస్తున్నారు. అయితే, ఎకరానికి 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుందనుకున్నా రెండు క్వింటాళ్లు దాటలేదు. ఈ పంటకు కూడా మద్దతు ధర లేక రైతుల ఆశలు అడియాశలవుతున్నాయి.


**మద్దతు ధర హుష్**

కేంద్ర ప్రభుత్వం పెసర క్వింటాకు రూ.8,780 మద్దతు ధర ప్రకటించింది. ఈ ధర మార్కెట్లలో ఎక్కడా దక్కడం లేదు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లోనే పరిశీలిస్తే గత నెల 14న కొనుగోళ్లు ప్రారంభం కాగా క్వింటాకు గరిష్టంగా రూ.7,600, రూ.3,400 కనిష్ట ధరగా నమోదైంది. అంటే గరిష్ట -- కనిష్ట ధరకు మధ్య వ్యత్యాసం క్వింటాకు ఏకంగా రూ.4,200 తేడా ఉంది. ఈనెల 1న గరిష్టంగా రూ.7,600 పలకగా.. కనిష్ట ధర రూ.3,400కే పరిమితమైంది. కేంద్ర ప్రభుత్వ మద్దతు ధర ఒక్క క్వింటాకూ దక్కలేదు.

# అభివృద్ధి పేరుతో గోదావరిఖనిలో వివాదాస్పదంగా చెట్ల నరికివేత

**రామగుండం మున్సిపల్ అధికారులపై స్థానికుల నిలదీత**

**కోల్ :** 'వృక్షో రక్షతి రక్షితః చెట్లను మనం రక్షిస్తే.. అవి మనల్ని రక్షిస్తాయని' అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యావరణ సందర్భంలో ప్రజలకు హితబోధ చేస్తుంటారు.. ఇవన్నీ ఉచిత సలహాలేనా..? ఆ సూచనలు ప్రజలకు తప్ప తమకు కాదన్నట్టుంది రామగుండం నగర పాలక అధికారుల ధోరణి. పారిశ్రామిక ప్రాంతంలో దశాబ్దాలుగా ప్రజలకు నీడనిస్తూ, ప్రాణవాయువు అందించే వృక్షాల నరికివేత చర్యల పట్ల పర్యావరణ ప్రేమికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటికి మొన్న గోదావరిఖని ప్రధాన చౌరస్తా పోచమ్మ ఆలయం వద్ద 70 యేళ్ల నాటి భారీ వృక్షంను నేలమట్టం చేశారు. అలాగే బస్టాండ్ సమీపంలోని చెట్లను అభివృద్ధి పనుల పేరుతో నరికివేశారు. ఈ చర్యలపై స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళనలు చేపట్టారు. ఈ సంఘటన మరువకముందే తాజాగా రెండు రోజుల క్రితం గోదావరిఖని రాజేష్ థియేటర్ వద్ద గల యేళ్ల నాటి భారీ వృక్షాలను సరికివేయడం వివాదాస్పదంగా మారింది. అధికారుల తీరుపై సామాజిక మాధ్యమం వేదికగా విమర్శలు గుప్పిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన అధికారులే ఇలా చెట్లను నరకడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . సామాన్యులు చెట్లను నరికితే కేసులు, జరిమానాలు విధించే నగర పాలక అధికారులకు ఇవి కనిపించడం లేదా? అని ప్రశ్నిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి హుంకరిస్తే అధికారులు కళ్లకు గంతలు కట్టుకోవాల్సిందేనా అని విమర్శిస్తున్నారు.



ఇప్పటికే చుట్టూ పరిశ్రమల ప్రభావంతో కాలుష్యపు కబంధపు హస్తంలో చిక్కుకున్న రామగుండంలో పర్యావరణంను పెంపొందించాల్సింది పోయి భారీ వృక్షాలను నరుక్కుంటూ పోతే గాలి నాణ్యత, ఉష్ణోగ్రతలు, నీడ, పచ్చదనంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందనీ, వేసవిలో ప్రకృతి ప్రయోజనాలు కోల్పోతామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో ఒకవైపు కూల్చివేతలు జరుగుతుండగా.. మరోవైపు ప్రకృతి విధ్వంసం కు పాల్పడడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెట్ల నరికివేతకు పాల్పడిన బాధ్యులపై పర్యావరణ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కళ్యాణదుర్గం ఇండేన్ గ్యాస్ డీలర్ తిప్పేస్వామి మృతి.

.... సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి సంతాపం.

--పలువురి సంతాపం.. సేవలను గుర్తుచేసుకున్న ప్రముఖులు



**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 13, సీమవార్త:** కళ్యాణదుర్గం పట్టణంలో సుదీర్ఘకాలం ఇండేన్ గ్యాస్ డీలర్‌గా వినియోగదారులకు సేవలందించిన మల్లెల తిప్పేస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. సౌమ్య స్వభావంతో అందరితో స్నేహపూర్వకంగా మెలిగిన తిప్పేస్వామి మృతి పట్ల పలువురు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పార్వతీ నగర్‌లోని ఆయన స్వగృహంలో ఉంచిన భౌతికకాయాన్ని బంధువులు, మిత్రులు, రాజకీయ ప్రముఖులు, ఉపాధ్యాయులు, వివిధ వర్గాల ప్రజలు సందర్శించి నివాళు లర్పించారు. వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉమామహేశ్వర నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మోరేపల్లి మల్లికార్జున, పాపంపల్లి రామాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే సోదరుడు ఓబుల రాజు తదితరులు నివాళులర్పించారు. బేస్తరపల్లికి చెందిన పారిశ్రామికవేత్త, వైసీపీ నాయకుడు జీకే కృష్ణమూర్తి తిప్పేస్వామితో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఆధ్యాత్మిక భావాలు కలిగిన తిప్పేస్వామితో అనుబంధం ఉన్న భంభంబాబా భక్తులు నరసింహస్వామి, చంద్రమౌళి, సోమశేఖర్, రమేష్, లింగప్రసాద్, గోవిందరాజులు, మురళి తదితరులు కూడా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వినియోగదారుల సంఘం అధ్యక్షులు చల్లా కిషోర్ కుమార్ చౌదరి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదరికం నుంచి ఎన్నో కష్టాలను అధిగమించి ఇండేన్ గ్యాస్ డీలర్‌గా ఎదిగి కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలకు సుదీర్ఘకాలం సేవలందించారని పేర్కొన్నారు. వ్యాపార రంగంతో పాటు సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ తనవంతు సహకారం అందిస్తూ మంచిపేరు సంపాదించుకున్నారని గుర్తుచేసుకున్నారు. తిప్పేస్వామి మృతి ఆయన కుటుంబానికే కాకుండా ఆయనతో అనుబంధం ఉన్న పలువురికి తీరని లోటని పేర్కొన్నారు.

## నైట్‌కు నైటే... చీకట్లో పని కానిచ్చేద్దాం..!!

గోరంట్ల సెప్టెంబర్ 13 సీమ వార్త

డబ్బు సంపాదనే లక్ష్యం పగల్లో కుదరలేదో చీకట్లో పని కానిచ్చేయ్ ఎలాగోలా జేబులు నిండాలి అనే తరహాలో అనుమతులు లేకుండా అక్రమ మట్టి రవాణాకు తెర లేపుతున్నారు ఇటు ప్రైవేటు లేఅవుట్ యజమానులు మరోవైపు బాడుగుల కోసం టిప్పర్ మరియు జెసిపి, హిటాచి యజమానులు. ఇలాంటి సంఘటన శనివారం రాత్రి పట్టణ చివరలోని ఎర్ర చెరువు నుంచి గోరంట్ల పట్టణ చివర నూతన నిర్మాణ దశలోని బైపాస్ రోడ్డు లో కొందరు భూ వ్యాపారులు భారీ గుంతలుగా ఉన్న భూములను తక్కువ రేట్లకు భూమి కొనుగోలు చేసి చెరువుల నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తొలి ఆ గుంతలను పూడ్చి చదును చేసి మాభూమి బంగారం ఇందులో ప్లాట్లు వేస్తున్నాం కొనుక్కుంటే మీకు మంచి భవిష్యత్తు అంటూ కొనుగోలుదారులను ఆకర్షించి సొమ్ము చేసుకునే తతంగం జరుగుతోందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇందులో భాగంగానే షిరిడి సాయిబాబా ఆలయం పక్కన ఉన్న ఎర్ర చెరువు నుంచి శనివారం రాత్రి సింగిరెడ్డిపల్లికి వెళ్లే దారిలో బైపాస్ రోడ్డు వద్ద ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి తను కొనుగోలు చేసిన గుంతల భూమిని ఆ చెరువు మట్టితో పూడ్చి ప్లాట్లు వేసుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో అర్ధరాత్రిలో పోలీసులు ఎంటర్ ఐ అక్కడ పనిచేస్తున్న నాలుగు టిప్పర్లు, ఒక హిటాచి వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ చేసిన వద్ద భద్రపరిచారు. ఈ సంఘటనపై స్థానిక సీఐ శేఖర్ ను వివరణ కోరగా వాహనాలు పట్టుకున్న మాట నిజమేనని వాటిని విజిలెన్స్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ఏది ఏమైనా డబ్బు సంపాదన కోసం అర్ధరాత్రి పూట ఇలాంటి అక్రమ మట్టి రవాణాకు తెర లేపారని ఈ రవాణా వెనుక ఎవరి హస్తముందని పలువురు చర్చించుకుంటున్నారు.

## క్యాప్కో ను....దేశంలో నెంబర్ వన్ గా నిలుపుతాం..!!

-మొదటిపేజీ తరువాయి

శ్రీ సత్యసాయి జిల్లా అధికార యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అలాగే 16వ జాతీయ వినియోగదారుల సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సాయి ఆరామం కాన్ఫరెన్స్ హాల్ నిర్వాహకులు తోట్ల గంగాధర్, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ సదస్సుకు హాజరైన వివిధ రాష్ట్రాల వినియోగదారుల సంఘాల ప్రతినిధులను, అతిథులను జ్యూరాజా చైర్మన్ జి. సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ప్రతినిధులకు సర్టిఫికెట్లు అందజేశారు.రెండు రోజుల పాటు జరిగిన ఈ జాతీయ సదస్సులో వినియోగదారుల హక్కుల పరిరక్షణ, ఆహార భద్రత, నాణ్యతా ప్రమాణాలు, వినియోగదారుల చట్టాల అమలు, క్షేత్రస్థాయిలో వినియోగదారుల సంఘాల పాత్ర తదితర అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో క్యాప్కో వ్యవస్థాపకులు కృష్ణారెడ్డి, జనరల్ సెక్రటరీ బి.ఎస్.ఎన్. మూర్తి, క్యాప్కో గౌరవ చైర్మన్ నాగేశ్వరరావు, క్యాప్కో గౌరవ చైర్మన్ గౌరీ శంకర్, వైస్ చైర్మన్లు కర్లపాటి శ్రీనివాసులు, ఉషాదేవి, లావణ్య దీప్తి, భాస్కరరావు, = శ్రీనివాసులు, తోట చిన్నప్ప, గురుమూర్తి, చిన్న తమ్మి చిన్నప్ప, పల్లం జనార్ధన్, గుర్రం వేణుగోపాల్, కేశవ, బుక్కపట్నం మండల వినియోగదారుల సంఘ సభ్యులు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా మట్టి గణపతి నే పూజిద్దాం..!!



రామగిరి సెప్టెంబర్ 13 సీమ వార్త.

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ తన స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రతి ఇంటికి మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. వెంకటాపురం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా ఈ మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి అంటే ఎంతో సందడిగా చేసుకునే పండుగ అని... అయితే ఇటీవల ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాడటం వల్ల నీటి కాలుష్యం బాగా పెరిగిందన్నారు. దీనిని నివారించేందుకు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలన్న లక్ష్యంతోనే ఈ విగ్రహాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. పండుగ అన్నది పర్యావరణాన్ని కాపాడే విధంగా ఉండాలన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం మట్టి వినాయక విగ్రహాలను గరికతో పూజించాలని... దీనిని ఎవరు మర్చిపోవద్దని సూచించారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు వారు ప్రత్యేకంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.....